జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, జూన్ 8, 2026 పేజీలు :4








## బీఆర్ఎస్ పాలనలో అలంపూర్ అభివృద్ధి శూన్యం

- మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ విమర్శలు
-నాకు ఎమ్మెల్యే పదవి లేకపోయినా నేను మీకు మంచి చేయాలనేదే నా ఆశయం
-ప్రజలు బాగుండాలని ముఖ్యమంత్రిని మంత్రులను అడుక్కొని నా ప్రజలకు సంక్షేమ పథకాలు తేవడమే నా లక్ష్యం - సంపత్ కుమార్





## జాగ్రత్తగా

# 'సాగు'దాం



-విత్తన ఎంపికే పంటకు కీలకం
- నకిలీల జోలికి వెళ్లొందంటున్న నిపుణులు
- రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన
- మృగశిర ప్రవేశంతో జోరందుకున్న సాగు పనులు

మృగశిర ప్రవేశంతో వానాకాలం పంట సీజన పనులు జోరందుకున్నాయి. రైతులు విత్తనాల సేకరణ, ఎరువుల కొనుగోళ్లలో బిజీగా ఉన్నారు. నకిలీలు రాజ్యమేలుతున్న ప్రస్తుతకాలంలో విత్తన ఎంపిక, ఎరువుల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏమాత్రం ఏమారుపాటుగా ఉన్నా దిగుబడి, పంట కాలం వృథా అయ్యే ప్రమాదంతో పాటు రైతులు అప్పుల పాలయ్యే అవకాశం ఉంటుంది. వ్యవసాయ శాఖ నిపుణులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో ముందుకు సాగాలి. శాస?త్రయ సాగు పద్ధతులు పాటించడంతో పాటు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటేనే అన్నదాత ఏడాది కష్టానికితగ్గ ప్రతిఫలం దక్కుతుందని అధికారులు అంటున్నారు.

- విత్తనాలు కొనే ముందు జాగ్రత్త...

దళారుల మాయమాటలు నమ్మి నకిలీ, లూజు విత్తనాల జోలికి వెళ్లొద్దు. వ్యాపారులు, దళారుల మాయమాటలు నమ్మి లూజు విత్తనాలు కొనుగోలు చేయొద్దు. ప్రధానంగా పత్తి రైతులు ప్రభుత్వ నిషేధిత గ్లైసిల్ విత్తనాలు అసలుకే కొనొద్దు. ప్రైవేటు కంపెనీల ప్రకటనలు, ఆకర్షిత పేర్లు చూసి మోసపోవద్దు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో

# మోసపోవద్దు

- తస్మాత్ జాగ్రత్త: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
-లోన్ యాప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు
-సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 07 (ప్రజా జ్యోతి)**

ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారు చూపించే మోసపూరిత ఆశలు, ప్రకటనలు, ఆఫర్లకు లోనుకాకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం సైబర్ నేరగాళు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా అధిక లాభాల పేరుతో పెట్టుబడులు



## సత్వర న్యాయానికి లోక్ అదాలత్

# ఉత్తమ వేదిక

- జూన్ 20 జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, జూన్ 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )** : ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో న్యాయం అందించేందుకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి కోరారు. జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె ఈ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా ట్రాఫిక్ చలానాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు తదితర పెండింగ్ అంశాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.



# జాగ్రత్తగా 'సాగు'దాం

విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయాధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవడం మంచిది. మార్కెట్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలు ఉంటే వాటినే తీసుకోవడం ఉత్తమం. లైసెన్సు పొందిన అధికృత డీలరు నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. సరిగా సీల్ చేసి ఉన్న ప్యాకెట్లు, బస్తాలను ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటినే ఎంపిక చేసుకోవాలి. బస్తా, ప్యాకెట్‌పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతో పాటు నంబరు, విత్తన రకం, గడువు తేదీ పేర్కొనేలా డీలరు సంతకంతో కూడిన రసీదు పొందాలి. రసీదును పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపర్చుకోవాలి. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి.

– ఎరువుల కొనుగోలులో అప్రమత్తం..

పంటల అధిక దిగుబడికి రసాయన ఎరువులు దోహదం చేస్తాయి. నాణ్యమైన ఎరువులనే వాడాలి. లైసెన్సు ఉన్న దుకాణంలోనే ఎరువులను కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సరైన బిల్లులు పొందాలి. బిల్లును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి. డీలర్ బుక్కులో రైతు విధిగా సంతకం చేయాలి. మిషన్ కుట్టు ఉన్న ఎరువుల బస్తాను మాత్రమే కొనాలి. బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలను సరిచూసుకోవాలి. ఐరువులో అనుమానం వస్తే తూకం వేయించాలి. చిరిగిన, రంధ్రాలున్న బస్తాలను తిరస్కరించాలి. ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చాలి. అందమైన ప్యాకింగులకు ఆకర్షితులు కాకుండా ఆధికారులు సిఫారసు మేరకు కొనాలి. కొనుగోలు చేసిన ఎరువుల విషయంలో అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలి.

– పురుగు మందులపై అవగాహన అవసరం..

చీడపీడల నివారణకు వాడే క్రిమిసంహారక మందుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వ్యవసాయశాఖ సూచించే మందులను కొనాలి. నిషేధిత మందుల జోలికి వెళ్లొద్దు. లైసెన్సు లేని దుకాణాల్లో కొనవద్దు. అవసరానికి మించి కొని నిల్వ చేసుకుంటే మందులు చెడిపోతాయి. లేబుల్ లేని మందుసీసా, ప్యాకెట్, డబ్బాలను కొనవద్దు. లేబుల్‌మీద ప్రకటించిన మందు పేరు, రూపం, మందు శాతం, పరిమాణం, విష ప్రభావం, తెలిపే గుర్తులు, వాడకంలో సూచనలు, జాగ్రత్తలు, విరుగుడు మందులు, బ్యాచ్ నంబరు, వాడాల్సిన గడువు, తయారు చేసిన సంస్థ పేరు, రిజిస్ట్ర?ట్రషన్ విషయాలు పరిశీలించాలి. వాడిన మందు సీసా, డబ్బా, ప్యాకెట్లను ధ్వంసం చేసి పాతిపెట్టాలి. మందులు కలిపిన పాత్రలను ఇతర అవసరాలకు వాడకూడదు. విచక్షణ రహితంగా పురుగు మందులను వాడటం మంచిదికాదు.

– రైతులకు ముందు జాగ్రత్త అవసరం

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోళ్ల సమయంలో రైతులకు ముందు జాగ్రత్త అవసరం. ఎట్టి పరిస్థితుల్లో లూజు విత్తనాలు కొనకూడదు. దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు. విత్తనాలను గుర్తింపుపొందిన డీలర్ వద్దనే తీసుకోవాలి. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్‌పై వివరాలను సరి చూసుకోవాలి. తయారీ తేదీ, లాట్ నంబరు, ఎక్స్‌పైరీ డేట్‌లను చూసి వాటిని రసీదుపై రాయించుకోవాలి. విత్తనాల ఖాళీ ప్యాకెట్లు, సంచులు, రసీదులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచి ఉంచాలి. సరిగ్గ మొలవక పోవడం, దిగుబడి రాకపోవడం లాంటి సమస్యలు వస్తే కంపెనీ నుంచి పరిహారం పొందవచ్చు. ఎరువులు యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకోవాలి. ఎరువులను నిపుణుల సిఫారసు మేరకు వేయాలి. క్రిమిసంహారక మందులను విచక్షణ రహితంగా వాడరాదు. నాణ్యమైన మందులనే తీసుకోవాలి

## పత్రికా విలేకరుల్లో క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసింది

– ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్--2026లో జర్నలిస్టుల సందడి



**మహబూబ్‌నగర్, జూన్ 7 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ స్టేడియంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్ (పిపి ఎల్)--2026 జర్నలిస్టుల క్రికెట్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జర్నలిస్టు క్రీడాకారులకు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులను అందజేశారు. జర్నలిస్టులు క్రీడాస్ఫూర్తితో నిర్వహించిన ఈ పోటీలు విజయవంతంగా సాగడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య స్నేహభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.
పోటీల సందర్భంగా జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్ల చేతిలో

# మోసపోవద్దు

పెట్టించి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రకటనలు, వాట్సాప్ సందేశాలు, అపరిచిత వ్యక్తుల సూచనలను నమ్మి ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టరాదని సూచించారు. "మీరు పెట్టుబడి పెట్టండి... మీ బంధుమిత్రులతో కూడా పెట్టుబడి పెట్టించి భారీ లాభాలు పొందండి" అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్‌మెంట్ పథకాలు పూర్తిగా మోసపూరితమైనవేనని హెచ్చరించారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు క్యూఆర్ కోడ్ పంపించి స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెబితే నమ్మరాదని తెలిపారు. డబ్బులు పొందడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం లేదని, అలాంటి సందేశాలు సైబర్ మోసాలకు సంకేతమని పేర్కొన్నారు.
ఆన్‌లైన్ లోన్ యాప్స్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. లోన్ యాప్‌లను మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసిన వెంటనే ఫోన్‌లోని కాంటాక్టులు, ఫోటోలు, వ్యక్తిగత వివరాలు, ఇతర సమాచారం సేకరించి తర్వాత వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల అనుమతి లేని లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవద్దని సూచించారు.లోన్ యాప్ వేధింపులకు గురైన వారు మానసికంగా కుంగిపోవద్దని, క్షణికావేశాలకు లోనుకావద్దని ఎస్పీ తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులకు విషయం తెలియజేసి పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు లేదా వేధింపుల విషయంలో వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100కు కాల్ చేయాలని కోరారు.
కస్టమర్ కేర్ నంబర్ల కోసం గూగుల్‌లో వెతికి వచ్చే నంబర్లను నమ్మరాదని, సంబంధిత సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న నంబర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నకిలీ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా కూడా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.పండుగలు, ప్రత్యేక ఆఫర్ల సమయంలో షాపింగ్ మాల్స్, దుకాణాల్లో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలు వంటి వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందన్నారు.ఇటీవల వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా వీడియో కాల్స్ చేసి ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకర చిత్రాలుగా మార్చి బంధువులకు పంపిస్తామని, యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లాటరీలు, గిఫ్ట్‌లు, కేవైసీ అప్‌డేట్‌లు, బ్యాంక్ ఖాతా ధృవీకరణ పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. అపరిచిత లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డు ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు.సైబర్ నేరాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు తాము అప్రమత్తంగా ఉండటమే కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోరారు.



# బీఆర్ఎస్ పాలనలో అలంపూర్ అభివృద్ధి శూన్యం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్07:
ఆదివారం సాయంత్రం ఎర్రవల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన--ప్రగతి నివేదిక బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
"సంపత్ కుమార్ మాట్లాడుతూ,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అలంపూర్ నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించిన నాయకులు,ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది"అని అన్నారు."ఓట్లు అడిగే సమయంలో ఇంటింటికీ తిరిగిన నాయకులు గెలిచిన తర్వాత అమెరికాలో ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ అమెరికాలో ఎమ్మెల్యే కర్నూల్ లో ఉండి ప్రజల కష్టాలనుమరిచిపోయారు.రైతులసమస్యలు నిరుద్యోగుల ఇబ్బందులు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను పూర్తిగా విస్మరించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది. అలంపూర్ నేను ఎమ్మెల్యే గా లేకున్నా నా అలంపూర్ ప్రజలు బాగుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ,మంత్రులను అడిగి 3500 ఇందిరమ్మ ఇళ్లు తెచ్చాను ఇంకా మీకోసం నేను నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు మీకోసం కష్టపడుతాను ఇంకా రెండు సంవత్సరాలలో ప్రభుత్వం మహిళలకు ఇంకా సంక్షేమ పథకాలు తేవడం జరుగుతుంది ని తెలిపారు.ప్రజలు కూడా నిజాన్ని గుర్తించి అభివృద్ధికి అండగా నిలవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల కార్పొరేషన్ చైర్మన్‌సరిత తిరుపతయ్య, గద్వాల జిల్లా డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచార్ల కుమార్, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్,ఇటిక్యాల మండలం అధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,ఐజ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు,ఎర్రవల్లి మండలం సినీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు సోమనాద్రి, జయచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## సత్వర న్యాయానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక

లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం లభించడంతో పాటు సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా ముగించేందుకు ఇది మంచి అవకాశమని చెప్పారు. ప్రజలు తమ కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరస్పర అవగాహనతో తమ వివాదాలను ముగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. "సామరస్య పరిష్కారమే శాశ్వత పరిష్కారం" అని ఆమె పేర్కొన్నారు.

# పాలమూరు బుల్డోజర్స్ దుమ్మురేపిన విజయం

**- మీడియా రాయల్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన గెలుపు**




**మహబూబ్‌నగర్, జూన్ 7 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పాలమూరు ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్ 2026 ఉత్కంఠభరితంగా సాగిన క్రికెట్ మ్యాచ్‌లో మెట్టుకాడి ప్రభాకర్ కెప్టెన్సీలోని పాలమూరు బుల్డోజర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో పాలమూరు మీడియా రాయల్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన బుల్డోజర్స్ ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన పాలమూరు మీడియా రాయల్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 77 పరుగులు చేసింది. బుల్డోజర్స్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్లను కట్టడి చేస్తూ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టారు.78 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పాలమూరు బుల్డోజర్స్ జట్టు ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ ప్రారంభించింది. ఓపెనర్లు శుభారంభం అందించగా, మధ్యవరుస బ్యాట్స్‌మెన్లు బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయం కైవసం చేసుకున్నారు.ఈ విజయంతో పాలమూరు బుల్డోజర్స్ జట్టు టోర్నమెంట్‌లో మరోసారి తన సత్తాను నిరూపించుకుంది. కెప్టెన్ మెట్టుకాడి ప్రభాకర్ నాయకత్వం, ఆటగాళ్ల సమష్టి కృషి జట్టు విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.అభిమానుల హర్షధ్వానాల మధ్య "సమష్టి కృషి -- అద్భుత విజయం" అనే నినాదాన్ని సాకారం చేస్తూ పాలమూరు బుల్డోజర్స్ విజేతగా నిలిచింది.

# హిందూ ధర్మ సమ్మేళన విజయానికి ఇంటింటి ప్రచారం

**- కరపత్రాలు పంచుతూ ప్రజలను ఆహ్వానిస్తున్న యువకులు**



**అడ్డాకుల, జూన్ 7 ( ప్రజా జ్యోతి )**
అడ్డాకుల మండల కేంద్రంలో ఈనెల 8న నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రజలను ఆహ్వానించారు. అడ్డాకుల సంత బజారులో జరగనున్న హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి హిందువు కుటుంబ సమేతంగా హాజరుకావాలని యువకులు కోరుతున్నారు. గడప గడపకు వెళ్లి కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు.
హిందువులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, ఐక్యతే మహాబలమనే సందేశంతో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ ధర్మ సంఘయుక్తులు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలి

**ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**



నారాయణపేట ప్రతినిధి జూన్ 07 ప్రజా జ్యోతి
ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా నారాయణపేట జిల్లా ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు.ఆటో రిక్షాలలో అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించడం వల్ల వాహన సమతుల్యత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆటో డ్రైవర్లు రవాణా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.
వర్షాకాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడటం లేదా ఆశ్రయం పొందడం ప్రమాదకరమని తెలిపారు. పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉన్నందున వర్షం పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.అలాగే విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాలు లేదా తెగిపోయిన విద్యుత్ వైర్ల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనాలను నెమ్మదిగా నడపాలని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలను పరామర్శించిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**భూత్పూర్, జూన్ 7 ( ప్రజా జ్యోతి )**
దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి భూత్పూర్ మండలంలోని కప్పెట గ్రామంలో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బోయ సాయికుమార్‌ను ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మొల్గర అంజి కుమార్తెల పుట్టుచీరల కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.తర్వాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్త మొల్గర కురుమూర్తిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆల వెంకటేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# ధ్వంసమైన రహదారులను వెంటనే బాగు చేయాలి

**- గుంతలమయంగా మారిన వనపర్తి-పెబ్బేరు బీటీ రోడ్డు**
**- ప్రయాణికులకు నరకయాతన.. అధికారుల నిర్లక్ష్యమా?**
**- ధ్వంసమైన రహదారులపై బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం**

వనపర్తి, జూన్ 7 (ప్రజాజ్యోతి): జిల్లాలో ధ్వంసమైన ఆర్అండ్‌బీ రహదారులను తక్షణమే మరమ్మతులు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి వనపర్తి-పెబ్బేరు రహదారిని పరిశీలించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో సుమారు 600 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారులు ఉండగా, అందులో 200 కిలోమీటర్ల మేర గుంతలమయంగా మారాయని తెలిపారు. వనపర్తి నుంచి పెబ్బేరు వరకు 20 కిలోమీటర్ల పొడవున ఉన్న రహదారిలో తొమ్మిది కిలోమీటర్లకు పైగా అధ్వాన స్థితిలో ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు ఈ రహదారి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో పెబ్బేరు నుంచి వనపర్తికి వచ్చే ప్రజలు గుంతలతో నిండిన రహదారిపై ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ అధికారులను సంప్రదించగా, రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు కాలేదని సమాధానం ఇవ్వడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇటీవల నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ప్రకటించిన ప్రజాప్రతినిధులు, వనపర్తి-పెబ్బేరు రహదారిని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి-పెబ్బేరు రహదారితో పాటు జిల్లాలో ధ్వంసమైన అన్ని ఆర్అండ్‌బీ రహదారులను బాగు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిళ్ల రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో నూతన విద్యార్థుల ప్రవేశానికి మరోసారి ఆహ్వానం.

**-వనపర్తి జిల్లా ఎస్సీ సహాయ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి.**



చిన్నంబావి,జూన్ 7 (ప్రజా జ్యోతి)మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి 3 నుంచి 10 తరగతి వరకు చదివే నూతన విద్యార్థుల నుంచి హాస్టల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించనైనది.అటు స్కూళ్లలో,ఇటు హాస్టల్లో నాణ్యమైన భోజనం తో పాటు,నాణ్యమైన చదువు అందించబడును.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ఖచ్చితంగా అమలుపరచడం జరుగుతుంది.అందుకే,ప్రవేశం పొందగోరే విద్యార్థులు ఆధార్,కులం,ఆదాయం,రేషన్ కార్డు,రెండు పాసుపోర్టు సైజు ఫొటోలతో ఈనెల 15 వ తేది సోమవారం రోజున స్కూల్ మరియు హాస్టల్లో చేరవచ్చని వనపర్తి జిల్లా సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

# ఉమ్మడి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

**-వెల్లటూరులో అక్కిరెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం**
**-కనుమరుగవుతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు జీవం పోసిన ఐదు తరాల కుటుంబ సభ్యులు**
**-ఆస్తుల కంటే ఆప్యాయతలే గొప్పవని చాటిచెప్పిన అక్కిరెడ్డి కుటుంబం**



చిన్నంబావి జూన్ 7 (ప్రజాజ్యోతి)
నేటి ఆధునిక జీవన విధానంలో కుటుంబ బంధాలు క్రమంగా దూరమవుతున్నాయి. ఒకప్పుడు తాత, నానమ్మ, అమ్మమ్మ, మామ, అత్త, బాబాయి వంటి బంధాలతో కళకళలాడిన ఉమ్మడి కుటుంబాలు ఇప్పుడు జ్ఞాపకాలకే పరిమితమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ అనుబంధాలకు కొత్త ఊపిరి పోస్తూ, భావితరాలకు కుటుంబ విలువలను అందించాలనే సంకల్పంతో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామంలో స్వర్గీయ బూజాల అక్కిరెడ్డి -- నర్సమ్మ దంపతుల కుటుంబ సభ్యులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది. బూజాల అక్కిరెడ్డి -- నర్సమ్మ దంపతుల ఐదుగురు కుమార్తెల కుటుంబాలకు చెందిన సభ్యులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని అపూర్వమైన కుటుంబ కలయికకు నాంది పలికారు. మొత్తం 128 మంది కుటుంబ సభ్యులు 110 మందికి పైగా హాజరై ఆప్యాయతలను పంచుకున్నారు. దేశ విదేశాల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులు సైతం ఈ కార్యక్రమాన్ని అభినందించగా, అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్న కొందరు అనివార్య కారణాలతో హాజరు కాలేకపోయారు. కార్యక్రమం ప్రారంభంలో స్వర్గీయ బూజాల అక్కిరెడ్డి -- నర్సమ్మ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు తమ పూర్వీకుల జీవన విధానం, కుటుంబ ఐక్యత, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పెద్దలు చెప్పిన విలువలు, కుటుంబ సంప్రదాయాలు, బంధుత్వాల ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ భావితరాలకు అందించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాధవ రెడ్డి మాట్లాడుతూ, "నేడు పిల్లలకు బంధుత్వాల అర్థం కూడా తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాత, నానమ్మ, అమ్మమ్మ, మామ, అత్త, బాబాయి వంటి పిలుపులు కనుమరుగై అంకుల్, ఆంటీ వంటి సంబోధనలు పెరుగుతున్నాయి. కుటుంబ బంధాల విలువను పిల్లలకు తెలియజేయడమే ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశం" అని పేర్కొన్నారు.రెండు రోజుల పాటు సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుటుంబ సభ్యులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సాధారణంగా ఫోన్‌లో లేదా ఏదైనా శు భకార్యాల్లో కలిసినప్పుడు కొన్ని నిమిషాలు మాత్రమే మాట్లాడుకునే అవకాశం లభిస్తుందని, కానీ ఇలా రెండు రోజులు ఒకే చోట కలిసి ఉండడం ద్వారా అనుబంధాలు మరింత బలపడతాయని తెలిపారు.కార్యక్రమంలో చిన్నారులు, యువత,మహిళలు, వృద్ధులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కుర్చీలాట, వినోదాత్మక పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డీజే పాటలతో యువతతో పాటు పెద్దలు కూడా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారుల కేరింతలు, పెద్దల ఆప్యాయ పలకరింపులు, కుటుంబ సభ్యుల నవ్వులు వెల్లటూరు గ్రామంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి.కుటుంబ సభ్యుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పెరిగిన మేము ఆ అనుభూతిని ఆస్వాదించాం. అదే అనుభూతిని మా పిల్లలకు కూడా అందించాలని కోరుకుంటున్నాం. సమాజంలో కుటుంబ బంధాలు, ఆప్యాయతలు, పరస్పర గౌరవం కొనసాగాలంటే ఇలాంటి సమ్మేళనాలు అవసరం. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కుటుంబ సభ్యులందరినీ ఒకే వేదికపైకి తీసుకువస్తున్నాం" అని తెలిపారు.మరో కుటుంబ సభ్యుడు మధు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది కేవలం కుటుంబ సమావేశం మాత్రమే కాదు. నశిస్తున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థను గుర్తుచేస్తూ సమాజానికి ఒక మంచి సందేశం ఇచ్చే కార్యక్రమం. కుటుంబ బంధాలు బలంగా ఉంటే సమాజం కూడా బలంగా ఉంటుంది" అని అన్నారు.రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ ఆత్మీయ సమ్మేళనం కుటుంబ సభ్యులకు మరపురాని జ్ఞాపకాలను మిగిల్చింది. బంధుత్వాల విలువను, ఉమ్మడి కుటుంబాల గొప్పతనాన్ని చాటిచెప్పిన ఈ కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది.కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలతో ఆత్మీయ వాతావరణంలో సభ ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రామ్ రెడ్డి, మధు భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, ఏ. పురంధర్ రెడ్డి, ఏ. శివానంద రెడ్డి, కే. వెంకట కృష్ణారెడ్డి, కే. మహేశ్వర్ రెడ్డి, పి. శేషి రెడ్డి, కే. బాలస్వామి రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."ఆస్తులు పంచుకోవడం కాదు...ఆప్యాయతలను పంచుకోవడమే అసలైన కుటుంబ సంపద. ఐదు తరాల 110 మంది ఒకే వేదికపై కలుసుకుని ఉమ్మడి కుటుంబ బంధాలకు కొత్త అర్థం చెప్పిన బూజాల అక్కిరెడ్డి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అందరికీ ఆదర్శంగా నిలిచింది."

## కోటకొండ కు మంజూరైన తెలంగాణ మోడల్ స్కూల్ ను ఈ విద్య సంవత్సరం నుండి ప్రారంభించాలి

### మల్లేష్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 07 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి మంజూరైన తెలంగాణ మోడల్ స్కూల్ ను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ విద్యార్థి జి.మల్లేష్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన తెలంగాణ మోడల్ కూలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని తెలంగాణ ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు, నారాయణపేట మండలం లో పెద్ద గ్రామమైన కోటకొండ గ్రామం చుట్టూ 10 గ్రామాల పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రారంభిస్తే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు, అలాగే జిల్లా ఉన్నత అధికారులు కూడా ఈ జిల్లాలో ఈ మోడల్ స్కూల్ లను అనేక గ్రామాలకు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు

## ఏపీ గుట్టుగా 'శ్రీశైలం' విస్తరణ

### పనులను నిలుపుదల చేయించండి- గవినోళ్ల శ్రీనివాస్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 07 (ప్రజా జ్యోతి)**

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ విస్తరణపై ఏపీ సర్కారు దుందుడుకుగా వ్యవహరి స్తున్నదని, గుట్టుగా పనులను కొనసాగిస్తున్నదని, వెంటనే కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) స్పందించి చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ పునర్వ్యవస్తీకరణ చట్టం ప్రకారం కృష్ణా బోర్డు, అపెక్స్??? కౌన్సిల్ అనుమతి తర్వాత కొత్త ప్రాజెక్టు చేపట్టాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా ఏపీ సర్కారు శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని ఎత్తిపోసే రాయలసీమ ఎత్తిపోతల, 80వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ (పీఆర్పీ) విస్తరణను కూనుకుంది. రూ.6,829.15కోట్లతో పనులను చేపట్టేందుకు 203 జీవోను ఏపీ సర్కారు గతంలోనే జారీ చేసింది. అందులో భాగంగా రాయలసీమ లిఫ్ట్? పనులతోపాటుగా, పీఆర్పీ నుంచి బనకచర్ల క్రాస్ రెగ్యులేటరీ వరకు గల 44వేల క్యూసెక్కుల సామర్థ్యమున్న ఎస్ఆర్ఎంసీ (శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్)ను సిమెంట్ లైనింగ్ చేపట్టి 89,762 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలని నిర్ణయించింది. రాయలసీమ లిఫ్ట్?ను వ్యతిరేకిస్తూ సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ ఎన్జీటీలో సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఎన్జీటీ సైతం పనులను నిలుపుదల చేసింది. స్టే విధించింది. అయినప్పటికీ ఏపీ తన తీరును మార్చుకోలేదు. కొద్దిరోజులుగా అందులో భాగమైన ఎస్ఆర్ఎంసీ లైనింగ్ పనులను ముమ్మరంగా కొనసాగిస్తుండడం గమనార్హం. అదీగాక గాలేరు నగరి సుజల స్రవంతి, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలను సైతం ఏపీ లైనింగ్ పనులను నిర్వహిస్తున్నది.

ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి గవినోళ్ల శ్రీనివాస్ ఈ పనులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పనులు పూర్తయితే కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లేలా.. చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఏపీ కొనసాగిస్తున్న విస్తరణ పనులను తక్షణం నిలుపుదల చేయించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను కేంద్రజలశక్తిశాఖతోపాటు, తెలంగాణకు సైతం అందజేయాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-36 ఏళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు**
**-ఉపాధ్యాయులకు ఘన సన్మానం**
**-బాల్య స్నేహాలను మళ్లీ పునరుద్ధరించిన మాజీ విద్యార్థులు**
**-సంతోషోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం**

**చిన్నంబావి, జూన్ 07 (ప్రజాజ్యోతి)**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1989--1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.36 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. విద్యార్థి ధశ ఎంతో అమూల్యమైనది మధురానుభూతి కలిగినది అని పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు.కార్యక్రమలో మరో మారు వ్యక్తిగత పరిచయాలు వృత్తి వారి జీవన విధానం తదితర అంశాలను పరిచయంతో పాటు చర్చించుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞానపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు రిటైర్డ్ టీచర్ మోహన్,అప్పగారి నరసింహా రెడ్డి, పీటీ, వెంకటరామ్ రెడ్డి లంబ నరసింహా రెడ్డి, అటెండర్ మోహన్, ను ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దీంతో పూర్వ విద్యార్థుల సందడితో పెద్ద మారూర్ గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఒకే చోట కలుసుకోవడం విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు... ఎంతో ఆధ్యాత్మికతతో పాటు ప్రజలు చాలా వినయం విధేయత సంస్కారం సౌమ్యులు అని అన్నారు. విద్యార్థి దశలోనే అని అనుభవాలు అనుభూతులు కలుగుతాయి అని అన్నారు.ఉపాధ్యాయులనే రాదు నేడు సమాజంలో తలిదండ్రులను విస్మరిస్తున్నారని అలా చేయకుండ వారిని ప్రేమ అభిమానం గౌరవం తో గౌరవించాలి. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం, స్నేహితులతో ఆత్మీయ సంభాషణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుయం.డి.రుక్మద్దీన్.బి.మోహన్ గౌడు.టి.రాము.పి.సందీప్ ఎ మధు.వి.శంకర్. యం.రాజు. యం.నాగిరెడ్డి.ఎ.అంజి. వి.వెంకటయ్య.కె.రమణ.యం.డి.మాసుం. యం డి.చాంద్.డి.ఆనంద్.నరేందర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహ, మంజుల, సాయి గీత, కృష్ణవేణి, రమాదేవి, శ్రీదేవి, బాలిశ్వరమ్మ, రాధ,శారద,రాణి, సుకన్య,జగదీశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

